# పట్టు " భట్టి " విక్రమార్క



వ్యూహాత్మక ఎత్తుగడలతో విపక్షాలకు చెక్ పెట్టిన ధీశాలి మంత్రి పొంగులేటి.
రాజకీయ దురంధరుడు తుమ్మల వ్యూహంతో అద్భుత ఫలితాలు..

**-త్రిమూర్తుల వ్యూహంతో కాంగ్రెస్ ఖాతాలో 83 కౌన్సిలర్ స్థానాలు ..**

**-ప్రజా పాలనకు పట్టం కట్టిన జిల్లా ఓటర్లు..**

సిపిఎం 3, సిపిఐ 4 స్థానాల్లో విజయ దరహాసం. ఒకవైపు సంక్షేమం మరొకవైపు అద్భుతమైన పథకాలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకుపోతున్న నేపథ్యంలోఇందిరమ్మ రాజ్యంతో జాతీయస్థాయిలో సోనియాగాంధీ ఆశీస్సులు, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిల నేతృత్వంలో ఒక డిప్యూటీ సీఎం ఇద్దరు డైనమిక్ మంత్రులు చొరవతో అనూహ్య ఫలితాలు సాధించి కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడేలా చేసిన ఘనత ఈ త్రిమూర్తులకే దక్కింది..

ఖమ్మం జిల్లాలో అపార అనుభవం కలిగిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఏ ఎన్నికలైనా కూడా తన నియోజకవర్గంలో ఒంటి చేత్తో మట్టి కరిపించగల వీరుడు భట్టి .. మంత్రి పొంగులేటిని ఆ గేటు తాకనివ్వను అని బల్లగుద్ది శపథం చేసి .. చేసిన విధానాన్ని నిలబెట్టుకుని గత ప్రభుత్వాన్నే తరిమివేసిన ధీరుడు మన మంత్రి పొంగులేటి , నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన రాజకీయ దురంధరుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. తన రాజకీయ వ్యూహాలతో నిరుపేద ప్రజలకు తమ ప్రజాపాలనను అద్భుతంగా అందిస్తూ.. రాబోవు రోజుల్లో ప్రజలకు మరింత చేరువ చేరువయ్యేందుకు వేసిన ఎత్తుగడలతో ఖమ్మం జిల్లా ప్రజానీకం చేతి గుర్తుకు ఓటు వేసి 83 స్థానాలతో అద్భుత విజయాన్ని అందించింది.. ఖమ్మం జిల్లా పుర పోరులో పట్టు భట్టి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన పంతాన్ని నెగ్గించుకొని మధిర నియోజకవర్గంలో మధిరలో విజయ బావుటాను ఎగురవేశారు..

ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ పరిధిలో 117 వార్డులకు గాను 117 వార్డులు ఎన్నికలు ఈనెల 11 వ తారీకు బుధవారం జరగగా శుక్రవారం 13వ తారీకు ఎన్నికలకౌంటింగ్ ప్రశాంతంగా ముగిసింది.

**ఏదులాపురం మున్సిపాలిటీ...**

దీనికిగాను ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని 32 వార్డులకు గాను 24 వార్డులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ దంకా మోగించింది. బి ఆర్ఎస్ రెండు ,సిపిఎం రెండు, సిపిఐ మూడు, ఇండిపెండెంట్ ఒకటి గా అభ్యర్థులు గెలుపొందారు.

**వైరా మున్సిపాలిటీ..**

వైరా మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డులుగాను అందులో 12 కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా ఐదుగురు బి ఆర్ఎస్ ఒకటి సిపిఎం ఒకటి సిపిఐ ఒకటి ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించారు.

**సత్తుపల్లి మున్సిపాలిటీ...**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులు గాను 17 కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా ఆరు బి ఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించింది

**కల్లూరు మున్సిపాలిటీ..**

కల్లూరు 20 వార్డులకు గాను 12 వార్డులు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా ఏడుగురు టిఆర్ఎస్ అభ్యర్థులు విజయ సాధించారు ఒకరు ఇండిపెండెంట్గా సాధించారు

మధిర మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులు గాను 18 వార్డులు కాంగ్రెస్ విజయ సాధించగా బీఆర్ఎస్ ఒకటి బోని కొట్టుకుంది ముగ్గురు ఇండిపెండెంట్ ల విజయం సాధించారు

# గ్రామ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు



**-ఘనంగా కరకగూడెం వారపు సంత ప్రారంభం**

కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-మండలం కేంద్రంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన వారపు సంతను ఘనంగా ప్రారంభించారు. కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మొండిచింత వద్ద ఏర్పాటు చేసిన ఈ సంత స్థానిక ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు మరింత సౌకర్యాన్ని కల్పించే లక్ష్యంతో ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలేబోయిన సుజాత ప్రధాన పాత్ర పోషించారు. ఆమెతో పాటు ఎంపీఓ మారుతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ఉప సర్పంచ్ బుడగం రాము ,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ కలిసి రిబ్బన్ కట్ చేసి సంతను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వారపు సంత ద్వారా గ్రామీణ రైతులు తమ పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించే అవకాశం పొందుతారని, మధ్యవర్తుల సమస్యలు తగ్గి రైతులకు న్యాయమైన ధర లభిస్తుందని తెలిపారు. అలాగే చిన్నచిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు గ్రామ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు రోజువారీ అవసరమైన సరుకులను ఒకేచోట సులభంగా పొందగలరని, రవాణా ఖర్చులు, సమయ వ్యయం తగ్గుతుందని వెల్లడించారు. ప్రజలందరూ ఈ వారపు సంతను సద్వినియోగం చేసుకుని గ్రామ అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్




ఖమ్మం, ఫిబ్రవరి -13:జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పోరేషన్ పై ఎగిరిన అరుణపతాకం

. పాల్వంచలోని అనుబోస్ కాలేజీలో జరిగిన లెక్కింపు ప్రక్రియ మొదలైన క్షణం నుండి ఆఖరి నిమిషం వరకు ఫలితాలపై అంతా ఆత్రుతగా ఎదురు చూశారు. సిపిఐ 22 డివిజన్లలో విజయఢంకా మోగించింది. మరి కొన్ని స్థానాల్లో సిపిఐ అతి తక్కువ ఓట్ల తేడాతో ఓటమి పాలైంది. కాంగ్రెస్ 22, బిఆర్ఎస్ 08, స్వతంత్ర అభ్యర్థులు 06, సిపిఎం 01, బిజేపి 01 స్థానాల్లో విజయం సాధించాయి. -ఖంగుతిన్న కాంగ్రెస్ : వెలువడిన ఫలితాలతో కాంగ్రెస్ పార్టీకి ఖంగుతున్నది. 35కి పైగా స్థానాల్లో విజం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసినప్పటికీ 22తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అహంకారానికి ఆత్మగౌరవానికి నడుమ సాగిన ఉత్కంఠ భరిత ఎన్నికల్లో ఫలితాల్లో సిపిఐ విసిరిన పంజాకు కాంగ్రెస్ పార్టీ విలవిల్లాడిపోయింది. మంత్రితో పాటు ఎంపి, ఇతర రాష్ట్ర స్థాయి నాయకులను మోహరించినప్పటికీ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే కమ్యూనిస్టు పార్టీనే ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకున్నారు. సిపిఐ జాతీయకంట్రోల్ కమీషన్ చైర్మన్ డా.కె నారాయణతోపాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్పి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పార్టీ శ్రేణుల విజయం కోసం 60 డివిజన్ల వ్యాప్తంగా విస్తృతప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారానికి అన్ని డివిజన్ల వ్యాప్తంగా ప్రజలు నీరాజనాలు పట్టారు. వార్డుల్లో ప్రజల నుండి వచ్చిన ఆదరణతోనే గెలుపు తీరాలు చేరడం ఖాయమని తేలిపోగా, శుక్రవారం వెలువడిన ఫలితాలు అందుకు నిలువెత్తు నిదర్శనగా నిలిచాయి. వీరికితోడుగా టిడిపి, దళిత సంఘాలు, ప్రజా సంఘాల ఐఖ్యవేదిక ఈ విజయంలో పాల్పంచుకున్నాయి. అధికార, ధన బలంతో ఓట్లను కొనుగోలు చేయాలనే అధికార పార్టీ ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొడుతూ కమ్యూనిస్టు పార్టీకి పట్టం కట్టారు. అహంకారానికి ఆత్మ గౌరవానికి సాగిన ఈ పోరులో ఆత్మగౌరవమే నెగ్గింది. 60 డివిజన్లలోఫలితాల వివరాలు ఇలా : సిపిఐ - 22, కాంగ్రెస్- 22, బిఆర్ఎస్- 08, స్వతంత్రులు - 06, సిపిఎం - 01, బిజేపి - 01 డివిజన్లను గెలిచుకున్నాయి.

**-సిపిఐ నుండి గెలిచినా అభ్యర్థులు**

11 పడాల ఆకాంక్ష,..12 మంద నాగలక్ష్మి,14 కూరపాటి సుధాకర్ ,16 మునిగడప పద్మ ,17 ఎర్రబెల్లి శంకర్, 18 కంచర్ల హిమశ్రీ, 20మూడు గణేష్, 24 పి ధనలక్ష్మి 49 బోయిన విజయ కుమార్,50 దాసరి శ్రీనివాస్, 52 బానోత్ కళావతి,53 బండి నరసింహారావు,56 గడ్డం శాంతి ప్రియ, 57 మహమ్మద్ సాహెర బేగం, 27 మాదాల హరిత, 30 గుమ్మడిల్లి దర్గయ్య,

31 నూనావత్ శ్యామల, 35 నూనావత్ కీర్తి,40 అడుసుమల్లి సాయిబాబా,44 విసంశెట్టి పూర్ణచందర్ రావు,47 గుర్రం వెంకటేశ్వర్లు.41 గొర్ల అన్నపూర్ణ సిపిఐ నుండి 22 డివిజన్లను గెలిచుకున్నాయి.

సూర్య
www.suryaa.com
శనివారం 14, ఫిబ్రవరి 2026

# ఇల్లందులో కాంగ్రెస్ ఘనవిజయం







**ఇల్లందు ఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)–** ఈనెల 11న జరిగిన ఇల్లందు పురపాలక హోరా హోరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 19 వార్డులను కైవసం చేసుకోగా మూడు వార్డులు టిఆర్ఎస్ పార్టీకి, మరో రెండింటిని ఇండిపెండెంట్ లు గెలుచుకున్నారు. గెలుపొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డును ఇండిపెండెంట్ అభ్యర్థి షేక్ సైదా మియా గెలుచుకోగా 2వార్డు కిరణ్ మిత్ర (కాంగ్రెస్),3వ వార్డు అజ్మీర వంశీ ( కాంగ్రెస్),4వ వార్డు మహమ్మద్ కుష్బూ ( కాంగ్రెస్),5 వ వార్డు చల్లా విజయ భారతి (కాంగ్రెస్),6వ వార్డు రాధా కోరి ( కాంగ్రెస్),7వ వార్డు గోపగాని రాజు (కాంగ్రెస్),8వ వార్డు రేఖ స్వరూప (కాంగ్రెస్),9 వ వార్డు గందె పద్మ (కాంగ్రెస్),10వ వార్డు మెరుగు కార్తీక్ (కాంగ్రెస్),11 వ వార్డు మొగిలి లక్ష్మి (కాంగ్రెస్),12 వ వార్డు రంప రమ్య (కాంగ్రెస్),13 వార్డ్ దండు సారయ్య (బి ఆర్ ఎస్),14 వ వార్డు నేరుడు ఉపేంద్ర (కాంగ్రెస్),15వ వార్డు సోనీ భాయ్ కోరి (కాంగ్రెస్),16వ వార్డు ఉల్లెంగ విజయ లక్ష్మి (కాంగ్రెస్),17 వ వార్డు పెండేల రాజు (కాంగ్రెస్),18వ వార్డు పాబోలు స్వాతి (బిఆర్ఎస్),19 వ వార్డు పింగళి అనూహ్య (బి ఆర్ ఎస్),20 వ వార్డు ఎండి జాఫర్ (కాంగ్రెస్),21వ వార్డు నీలపు రమేష్ (కాంగ్రెస్),22 వ వార్డు కొర్లపాటి శివ కిరణ్ (ఇండిపెండెంట్), 23 వ వార్డు కొండపల్లి సరిత (కాంగ్రెస్), 24 చెనిగరపు శృతి (కాంగ్రెస్) విజయం సాధించారు.

–13,23 వార్డుల ఫలితాలను ఉత్కంఠగా ఎదురుచూసిన ప్రజలు

మున్సిపాలిటీ పరిధిలోని 13,23 వార్డుల ఫలితాలను ప్రజలు ఉత్కంఠగా ఎదురు చేశారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రధాన అనుచరుడైన మడుగు సాంబమూర్తి కుమార్తె సాయి సుధారాణి నీ 13 అవార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున బరిలోకి దింపారు. అదేవిధంగా గత కౌన్సిల్లో 21వ వార్డు నుండి ప్రాతినిధ్యం వహించిన ప్రముఖ ఏరియల్ ఎస్టేట్, మద్యం వ్యాపారి కొండపల్లి గణేష్ సతీమణి కొండపల్లి సరిత ను ఈసారి 23వ వార్డు నుండి పోటీ చేయించారు. అయితే 13వ వార్డులో టిఆర్ఎస్ బలపరిచిన దండు సారయ్యకు మడుగు సాయి సుధారాణికి మధ్యన హోరాహోరి పోరు జరిగింది. చివరికి 56 ఓట్ల మెజారిటీతో సారయ్య గట్టెక్కడంతో కథ సుఖాంతమయింది. అదేవిధంగా 23 వార్డులో ప్రముఖ ఏఐటియుసి, సిపిఐ పార్టీ నేత సారయ్య పై కొండపల్లి సరిత పోటీ చేసి 90 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే 23వ వార్డు నుండి గెలిచిన కొండపల్లి సరిత చైర్మన్ రేసులో ఉండవచ్చునని పలువురు భావిస్తుండగా రెండవ వార్డు నుండి గెలిచిన కిరణ్ మిత్ర, అదేవిధంగా 8వ వార్డు నుండి అత్యధిక మెజార్టీతో గెలిచిన రేఖ స్వరూప కూడా చైర్మన్ రేసులో ఉన్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.

## దండు సారయ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఆదివాసి నాయకుడు



ఇల్లందుఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)–13వ వార్డులో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దండు సారయ్య కు ఆదివాసి గిరిజన నాయకుడు ఈసం నరసింహారావు శుభాకాంక్షలు తెలిపారు. మా ఇంటి ఇలవేల్పు, కులదైవం అయిన సమ్మక్క, సారలమ్మల దయవల్ల సారయ్య గెలుపొందాడని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. 13వ వార్డులో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి సస్యశ్యామలం చేస్తారని ఆయన అన్నారు. సారయ్యకు ఓట్లు వేసి గెలిపించడం 13వ వార్డు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మొగిలి లక్ష్మిని గెలిపించాను

- ఏదైనా నామినేటర్ పదవి ఇవ్వండి
- పార్టీ అధిష్టాన్ని కోరిక గోచికొండ శ్రీదేవి



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్‌న్యూస్)– ఇల్లందు మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికలలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన మొగలి లక్ష్మిని అహర్నిశలు కష్టపడి 143 ఓట్ల మెజారిటీతో గెలిపించామని రాష్ట్ర మహిళ కాంగ్రెస్ కార్యదర్శి గోచికొండ శ్రీదేవి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి తనకు పార్టీ టికెట్ ఇవ్వకపోయినా,ఎటువంటి తేడా లేకుండా పార్టీ కోసం కష్టంపడి పని చేశానని అన్నారు. సుమారు 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉన్నానని, కాబట్టి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య లు రాష్ట్రం లో గానీ ,జిల్లాలో గానీ ఒక నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. మొగిలి లక్ష్మి విజయానికి సహకరించిన 11 వవార్డు ప్రజలకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## డివైడర్ పనుల్లో నాణ్యత లోపం

**– పరిశీలించని ఆర్ అండ్ బి అధికారులు**
**–సిపిఐ నాయకులు అనుముల సాయి**

ములకలపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)– మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులలో నాణ్యత లోపాన్ని గుర్తించకుండా కాంట్రాక్టర్ ఇష్టనుసారంగా పనులను చేపిస్తున్న వైనం ములకలపల్లిలో కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్నదని సిపిఐ నాయకులు అనుముల సాయి ఒక ప్రకటనలో ఆరోపించారు.మట్టితో డివైండర్ నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్అధికారులు కాంట్రాక్టర్ ఇచ్చే సొమ్ములకు దాసోహపడి ఇది చేస్తున్నారేమో అని అనుమానాన్ని వ్యక్తం చేసారు. కనీసం డివైడర్ పనులను పరిశీలించని అధికారులువారు,పని మొదలు పెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు పరిశీలించ లేదని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు.ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు విడి నిర్లక్ష్యంతో పనులను, నాణ్యత లోపంతో చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.





# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠంపై సిపిఐ అభ్యర్థి ఉంటారు

**– ప్రజలు కమ్యూనిస్టు పార్టీ పాలనను కోరుకుంటున్నారు.**
**–సిపిఐ కి మద్దతు ఇస్తామని కేటీఆర్ తెలిపారు.**
**– అమర జీవులు శేషగిరి, విటల్ రావు కొమరయ్యల కార్మిక ఉద్యమ నిర్మాణం ఫలితం ఇది.**
**– విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని.**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు 22 వార్డుల్లో సిపిఐ పార్టీని గెలిపించి సిపిఐ పార్టీ పరిపాలన కార్పొరేషన్ లో ఉండాలని కోరుకున్నారని పూనం లేని సాంబశివరావు తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కోనునేని మాట్లాడుతూ కొత్తగూడెం పాల్వంచ ప్రాంతాల్లో కమ్యూనిస్టు అమర జీవులు శేషగిరిరావు విఠల్రావు కొమరయ్యేలు నిర్మించిన పార్టీ ఈనాడు ఎంతో బలంగా ఉందని తెలిపారు. ఈనెల 16వ తేదీన జరగనున్న కార్పొరేషన్ మేయర్ ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థి మేయర్ గా ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు కేటీఆర్ ఫోన్ చేసి వారి పార్టీ మద్దతును ప్రకటించారన్నారు.ఇంకా అనేకమంది ఇండిపెండెంట్ లు తమకు మద్దతు తెలియజేస్తున్నారని, ఎవరు మద్దతిచ్చిన ప్రజలు కోరుకుంటున్నట్లు తాము కార్పొరేషన్ లో ప్రధాన భూమిక పోషించనున్నామని అన్నారు. నీతివంతమైన పాలన గత రెండున్నర సంవత్సరాలుగా నియోజకవర్గంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అనేక కార్యక్రమాలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. త్వరలోనే విమానాశ్రయం వస్తుందని తెలిపారు. ఇంకా నియోజకవర్గంలో నూతన కార్పొరేషన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మరింత ప్రజల మన్ననలు పొందుతామని చెప్పారు. విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబిర్పాషా ఖమ్మం జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్ చంద్ర నరేంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు రత్నాకర్, జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు మైనార్టీ సంఘం నాయకులు ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అక్రమాలను అరికట్టండి

-అనధికార రోడ్డు నిర్మాణాలపై దృష్టి పెట్టండి
-ఇసుక లారీల కోసం పచ్చని అడవిని ధ్వంసం చేశారు
-టిఎస్ఎఫ్డిసి చైర్మన్ పొదెం వీరయ్యకు వినతి



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులోని అటవీశాఖ అధికారులు ఇసుక ర్యాంపుల కోసం పచ్చని చెట్లను తొలగించి అక్రమంగా రోడ్డును నిర్మిచారని.. తీవ్రమైన దుమ్ము కాలుష్యం, అనధికార రోడ్డు నిర్మాణాలు, పర్యావరణ ఉల్లంఘనలు, గిరిజనుల ఇసుక కేటాయింపుల దుర్వినియోగం మరియు క్రమబద్ధీకరించని ఇసుక లారీల రవాణాపై తెలంగాణ అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్యకు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఫిర్యాదు చేశారు. తీవ్రమైన పర్యావరణ విధ్వంసంతో పాటు ప్రజారోగ్య సమస్యలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. అక్రమంగా అడవిని నాశనం చేసి రహదారి నిర్మాణం చేశారని , చిన్నరాయగూడెం, కోడి ముత్తయ్య గుంపు మరియు అనంతారం ఇసుక ర్యాంపుల లారీల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. అటవీశాఖ అక్రమాలపై పొదెం వీరయ్యకు వివరించారు. వెంటనే జోక్యం చేసుకుని చర్యలు చేపట్టాలని సరోజ కోరారు. మణుగూరు అటవీ డివిజన్ పరిధిలో, దాదాపు 5.కి.మీ పొడవు మరియు 30 అడుగుల వెడల్పు గల రిజర్వ్ ఫారెస్ట్ భూమిని చట్టవిరుద్ధంగా తొలగించారని. ఇసుక లారీల తరలింపు కోసం ప్రత్యేకంగా అనధికార రహదారిని ఏర్పాటు చేయడానికి వందలాది టేకు మరియు స్థానిక చెట్లను నరికివేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంటనే స్పందించి అక్రమంగా అడవిని ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా,కోరి శ్యామల, డేరంగుల సుజాత,రెడ్డి బోయిన రేణుక, కన్నాపురం వసంత,కన్నాపురం శైలజ,లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఔదార్యాన్ని చాటిన గురిజాల గోపి

-నిరుపేద మహిళకు సాయంగా..అక్షర మహిళా మండలి



మణుగూరు రూరల్,సూర్య (మేజర్ న్యూస్)- మణుగూరులోని రేణుకా చౌదరి అక్షర మహిళా మండలి సభ్యులు ఓ నిరుపేద మహిళకు సాయంగా నిలిచారు. గురువారం రైల్వేగేటు సమీపంలో నివాసముండే మహిళ చంకన చంటి బిడ్డతో చూసి చలించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి వెంటనే నగదును ఇవ్వడమే కాకుండా మహిళకు దుస్తులను అందజేసి తమ తమ ఔదార్యాన్ని చాటారు. కార్యక్రమంలో పూనెం సరోజ,ఎండీ షబానా,కోరి శ్యామల, డేరంగుల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులను అభినందించిన మడత



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) -ఇల్లందు పురపాలక పరిధిలోని 6 వ వార్డులో గెలుపొందిన మాజీ కౌన్సిలర్ కమల్ కోరి సతీమణి రాధాకోరి ని,8 వ వార్డులో గెలుపొందిన రేఖ రవిశంకర్ సతీమణి రేఖ స్వరూప ను,13వ వార్డులో గెలుపొందిన దండు సారయ్య (సారిక చౌదరి) నీ, అదేవిధంగా 22వ వార్డులో గెలుపొందిన శివ కిరణ్ ను ,24 వార్డులో గెలిచిన శనిగరపు రమేష్ సతీమణి శృతి నీ బిసి తెలంగాణ జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ అభినందించారు. బిసి, ఎస్సీ, మైనారిటీ ల వాదంతో వార్డులో చేసిన ప్రచారం అభ్యర్థులకు గెలుపుకు ఊతమిచ్చిందని అన్నారు. సమస్యల పట్ల మంచి అవగాహన కలిగి, అవినీతిని ఎదిరించే వారు కౌన్సిల్లో ఉండాలని కోరుతూ తాను నిర్వహించిన బిసి చైతన్య యాత్ర విజయవంతమైందన్నారు. ఇల్లందు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులను సమకూర్చుకోవాలని మడత సూచించారు.

## నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

మణుగూరు ఆర్ సి ; మణుగూరులోని గుట్ట మల్లారం ఏరియాలో ఈ నెల ఆరో తేదీన అడ్డగర్ల సురేష్ అనే వ్యక్తిని గుట్ట మల్లారానికి చెందిన శ్రీరామోజు సుధాకర్ చారి అతని చెల్లెలు నవీన, జ్యోతి మరియు మల్లిడి భాస్కర్ అనే నలుగురు వ్యక్తులు చంపినారని మృతుని తల్లి ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు సి ఐ పాటి నాగబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

మణుగూరు ఆర్ సి ;మణుగూరు మండలం విజయనగరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ఒక బైకు మరియు వారి వద్ద నుండి 4250 రూపాయలు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు మణుగూరు పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టిన తెలంగాణ ప్రజలు.



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీ లకు ఏడు కార్పొరేషన్లకు ఫిబ్రవరి 11వ తారీఖున ఎన్నికలు జరిగాయి. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో 85 శాతానికి పైగా మున్సిపాలిటీలను కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది ఈ ఫలితాల సందర్భంగా గుండాల మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వాంకుడోత్ బికోజి, కాంగ్రెస్ పార్టీ గుండాల మండల యూత్ అధ్యక్షులు ధారా అశోక్, ఏఎంసీ డైరెక్టర్ ఊకే బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆదరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను ప్రశంసిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఓటర్ మహాశయులు 85% గెలిపించారని గెలిపించిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని వారన్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మంచి ఫలితాలను కాంగ్రెస్ పార్టీకి అందించారని వారన్నారు. ఈ ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ దుకాణం ఖాళీ అయిందని వారన్నారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాబోయేటువంటి ఎంపీటీసీ ,జడ్పిటిసి ఎన్నికలలో కూడా ఆదరించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పడుగోనిగూడెం సర్పంచ్ ఈసం సంజీవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఎస్ కే అబ్దుల్ నబి, ఎస్కే కాసిం, రమేష్, వూకె బాబురావు, నునావత్ రవి, పల్లపు రాజేష్, బానోత్ నరేందర్, గడ్డం రాజేష్, ఎన్ నరసింహారావు, వి భరత్, వి రమేష్, ఎం కోటయ్య, కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు వీ చంద్రయ్య, ఎస్ జానకి, జాటోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులను పంపిణీ చేసిన తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా

మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)- తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా (టిఈఎల్ఎస్ ఏ) వారి ఆర్థిక సహకారంతో జడ్పీహెచ్ఎస్ పినపాక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు క్రీడా దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేయూతనందించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా సభ్యులైన మల్లికార్జున కేశవరాజు ప్రోత్సాహంతో తన బాల్య మిత్రులు కె వి రమణమూర్తి ద్వారా క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. దాతలు అందించిన ఈ సహకారాన్ని స్వీకరించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య, పినపాక సర్పంచ్ అలివేలు, ఏఐపిసి చైర్ పర్సన్ కౌసల్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విజయోత్సవాలకు అనుమతి లేదు: పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మున్సిపల్ ఎన్నికల ఫలితాలను పురస్కరించుకొని ఖమ్మం కమిషనరేట్ పరిధిలో విజయోత్సవ ర్యాలీలు, వేడుకలు నిర్వహించడానికి అనుమతి లేదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... ఖమ్మం కమిషనరెట్ పరిధిలో సెక్షన్ 163 దీచీూ అమల్లో ఉన్నందున ఎలాంటి విజయోత్సవాలు, ర్యాలీలు జరుపకూడదన్నారు. బాణాసంచా కాల్చడం, డీజే వినియోగం, బైక్ ర్యాలీలు, ఇతర ర్యాలీలతో పాటు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహణ, గుంపులుగా తిరగడం నిషేధం అని తెలిపారు. ముఖ్యంగా ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు, కార్యకర్తలతో పాటు ఓటమి పాలైన పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం సమన్వయంతో వ్యవహరిస్తూ పోలీసులకు పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో అల్లర్లు సృష్టిస్తే ఎవ్వరినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమన్నారు. ఆడంభరాలకు దూరంగా ఉండాలన్నారు.పోలీసుల సూచనలను పాటించి ప్రశాంతంగా ఉండాలని కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన ఐదు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ: పోలీస్ కమిషనర్

**-బందోబస్తు విధులను విజయవంతం చేసిన పోలీసులను అభినంధించిన సీపీ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా ముగిసిందని పోలీసు కమిషనర్ సునీల్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరం నుంచే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషిధించామని తెలిపారు. సెక్షన్ 163 దీచీూ అమల్లో ఉన్నందున ఎలాంటి విజయోత్సవాలు, ర్యాలీలు, బాణాసంచా కాల్చడం, డీజే వినియోగం, బైక్ ర్యాలీలు, ఇతర ర్యాలీలతో పాటు, గుంపులుగా తిరగడం నిషేధించామన్నారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి అంశంలోనూ అప్రమత్తంగా ఉండి,ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం, శాంతిభద్రతలను కాపాడుకోవడంలో అత్యంత అంకితభావం, వృత్తి నైపుణ్యంతో తమ బందోబస్తు విధులను నిర్వర్తించిన అన్ని యూనిట్ ఆఫీసర్లను, పోలీస్, హోంగార్డ్ సిబ్బందిని ఈసందర్బంగా పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఘనంగా సాహితి 10వ వార్షికోత్సవ వేడుకలు





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

స్థానిక బురాన్ పురంలోని సాహితి జూనియర్ కాలేజి 10వ వార్షికోత్సవం శుక్రవారం నాడు ఐ.ఎం. ఏ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా ఖమ్మం. డి.ఐ.ఇ.ఓ కె.రవిబాబు రిటైర్డ్ కల్లూరు ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్, కుతుంబాక శ్రీనివాస రావు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్, కె.వెంకన్న స్వాగతోపన్యాసంతో విద్యాసంవత్సరంలో సాధించిన ప్రగతి నివేదికను సమర్పించారు. కే.రవిబాబు మాట్లాడుతూ విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని, చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తమములుగా తయారు చేయటానికి లెక్చరర్స్, యాజమాన్యం పాటుపడాలని, సాంకేతిక రంగంలో వస్తున్నా విప్లవత్మాకమైన మార్పులకు అనుగుణ ముగా అదునాతన పద్దతులను అవలంభించి విద్యాబుద్ధులు నేర్పాలి అని చూచించారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావద్దని, మంచి భవిష్యత్తు ఆగం చేసుకోవద్దని, విద్యార్థులందరు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలనీ, చదువుతో పాటు తమలో దాగి ఉన్న ప్రతిభను చూపాలని, తల్లిదండ్రులను మోసం చేయ ద్దు అని, వారి కష్టాలను తీర్చటం కోసం కృషి చేయాలని, అనుకున్న లక్ష్యాల సాదన కోసం కృషి చేయాలని, మొబైల్ ఫోన్ అనే మహామరి నుండి బయటకు రావాలని, బండి నడిపేటప్పుడు జాగ్రతలు తీసుకో వాలని ,కష్టపడి ఇష్టంతో చదవాలని కోరారు.కుతుంబాక శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి విద్యార్థులు ఎంతోమంది కార్పొరేట్ విద్యలో సమిదులై వెళ్తున్నారు, విద్యార్థులని తీర్చిదిద్దే అధ్యాపకులను గౌరవించాలి అదేవిధముగా పెద్దలను గౌరవించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహి ంచిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నా యి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిథి చేతులమీదుగా మెమె ంటోలను బహుకరించటం జరిగింది. కాలేజీలో సినియర్ లెక్చరర్ అయిన ప్రభాకర్ను అథిదుల చేతులమీదగా సన్మానించటంజరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరి అండ్ కరస్పాండెంట్ శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ కొండి వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# యస్ యస్ సి స్టేట్ టాపర్‌కు రూ.5 లక్షలు పారితోషకం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏడాది బంపర్ బహుమతులు అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ స్టేట్ టాపర్ మార్కులు సాధించిన విద్యార్థులకు 5 లక్షల బహుమతి అందింస్తుంది శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ. పెనుబల్లి మండలం వివిఎం బంజరు ప్రభుత్వ పాఠశాలలో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ప్రతినిధి ఇమ్మడి రామకృష్ణ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు ప్రతినిధులు సమావేశమై తాము అందిస్తున్న ప్రోత్సహకాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్టేట్ టాపర్ గా నిలిచిన వారికి రూ. 5 లక్షలు బహుమతి, స్టేట్ రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ. 3 లక్షలు బహుమతి, జిల్లా స్థాయిలో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు రూ.2 లక్షలు బహుమతి గా అందచేస్తున్నట్లు తెలిపారు. అలాగే తెలంగాణ లో ఉన్న 119 నియోజకవర్గాలలో ప్రతి నియోజక వర్గ టాపర్ కు లక్ష రూపాయలు మండల స్థాయిలో టాపర్ కు 10 వేల రూపాయలు నగదు బహుమతి అందచేస్తామని తెలిపారు. ఈ సందర్బంగా కంపెనీ ప్రతినిదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహం ఇచ్చేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ పేద విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏరియా మేనేజర్ సాయి కృష్ణ, బ్రాంచ్ మేనేజర్ బండి సతీష్, అసిస్టెంట్ మేనేజర్ తుమ్మల శంకర్, హెచ్ ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ జోరు

**-డీసీసీ కార్యాలయంలో సంబరాలు**

**-ముఖ్య అతిథులుగా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కట్టారని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు . ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నూతి సత్యనారాయణ గౌడ్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్క శేఖర్ గౌడ్,కార్పొరేటర్లు రాపర్తి శరత్,మిక్కిలినేని మంజుల నరేంద్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి అనిల్ కుమార్,కిలారి వెంకటరమణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజాపాలన గావిస్తూ అమలు చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా నాటకపోయాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని కారు కూతలు కూస్తున్న ప్రతిపక్ష నేతలకు నాయకులకు ఈ ఎన్నిక ఒక చెంపపెట్టువంటిదని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యవేక్షణలో ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లగలిగామని అన్నారు. గ్రామాలే కాకుండా పట్టణాల్లోనూ కాంగ్రెస్ ఆదిపత్యమే నడుస్తుందని ప్రతిపక్ష పార్టీలు ఇది గమనించి అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,విప్లవ కుమార్, ముక్రం,వాసిం, ఫరీద్ ఖాద్రి, బచ్చలకూరి నాగరాజు, వీరయ్య గౌడ్, బొమ్మ ఉదయ్, కిరణ్, బెజ్జం గంగాధర్,ప్రతిభారెడ్డి,చంద్రిక, లక్ష్మీ, మంగ, సుగుణ భవాని,నీలవేణి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీ...

**మొత్తం వార్డులు..22,కాంగ్రెస్..21 విజయం,**

**బిఆర్ఎస్..1, బిజెపి..0**

1వ వార్డు దోర్నాల శిరీష కాంగ్రెస్
2వ వార్డు బాణావత్ వెంకట రమణ కాంగ్రెస్
3వ వార్డ్ బెజ్జం రాజు కాంగ్రెస్
4వ వార్డు సామినేని సుజాత కాంగ్రెస్
5వ వార్డు పిల్లి సునీత కాంగ్రెస్
6వ వార్డు వేమిరెడ్డి లక్ష్మి కాంగ్రెస్
7వ వార్డు శీలం నర్సిరెడ్డి కాంగ్రెస్
8వ వార్డు యన్నం కోటేశ్వరరావు కాంగ్రెస్
9వ వార్డు ఎర్రందాసు చారులత కాంగ్రెస్
10వ వార్డు బోడేపూడి రేవతి కాంగ్రెస్ కూటమి
11వ వార్డు గద్దల మాధురి కాంగ్రెస
12వ వార్డు మోదుగు నాగలక్ష్మి కాంగ్రెస్
13వ వార్డ్ షేక్ రఫుద్దీన్ కాంగ్రెస్
14వ వార్డు శ్రీపాల శెట్టి వెంకట్రావుకాంగ్రెస్
15వ వార్డు నకిరికంటి కాంగ్రెస్
16వ వార్డు వంకాయలపాటి నాగేశ్వరరావు బాబు తెలుగుదేశం
17వ వార్డు ములకలపల్లి వినయ్ కుమార్ తెలుగుదేశం
18వ వార్డు కోనాధని కుమార్ కాంగ్రెస్
19వ వార్డు తిన్నాం శెట్టి అప్పారావు టిఆర్ఎస్
20వ వార్డు బుల్లెట్ విజయ్ కుమారి కాంగ్రెస్
21వ వార్డు రంగా రూప కాంగ్రెస్
22వ వార్డు దారా నాగరాజు కాంగ్రెస్ పార్టీ.... మొదటి రౌండ్లో 22 వార్డుల్లో కౌంటింగ్ జరగగా 21 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు ఒక్క వార్డు మాత్రమే టిఆర్ఎస్ విజయం సాధించింది...




మధిర మున్సిపాలిటి 2026
నూతన పాలకవర్గం

# భట్టి ఒక క్యాడర్ లీడర్

**-మధిర మున్సిపాలిటీ వార్ వన్ సైడ్ 21 వార్డ్లో కాంగ్రెస్ కూటమి విజయం**

**- ఒకే ఒక్క వార్డుకు పరిమితమైన బిఆర్ఎస్ సిపిఐ సిపిఎం కూటమి..**

**- విక్రమార్కుని వ్యూహం ఫలించింది. రికార్డులు తారుమారు అయ్యాయి. మధిర మున్సిపాలిటీని 22 స్థానాలకుగాను 21వార్డుల్లో కాంగ్రెస్ కూటమి ఏకపక్షంగా గెలుచుకొని విజయ దుందుభి మోగించింది. బిఆర్ఎస్ కూటమి ఒకే ఒక్క వార్డుకు పరిమితం కావడం భట్టి రాజకీయ చాణక్యానికి అద్దం పట్టింది**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
మధిర మున్సిపల్ ఎన్నికల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యూహం ఫలించింది. మధిర మున్సిపాలిటీపై మూడు రంగుల జెండా రెపరెపలాడింది. పట్టు వదలని విక్రమార్కుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని మరోమారు రుజువైంది. శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ కూటమి 21 వార్డుల్లో గెలుపొంది విజయం సాధించింది. మధిర మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని పట్టుబట్టి పార్టీ శ్రేణులను కదిలించి భట్టి పోరాట స్ఫూర్తిని నింపారు. మరోవైపు రాబోయే 50 సంవత్సరాలకు సరిపడా మధిర అభివృద్ధికి చేస్తున్న కృషిని ఓటర్లకు తానే స్వయంగా వివరించి వారి మనసు గెలిచి ఘన విజయం సాధించారు. అన్ని తానై ముందుకు నడిచిన భట్టి విక్రమార్క తిరుగులేని ప్రజా నాయకుడని, తాను ఓ క్యాడర్ లీడర్ అని మరోసారి నిరూపించు కున్నారుస్వచ్ఛమైన, సుందరమైన మధిర కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబుల్ ద్వారా విద్యుత్తు, వరద నీటి ఇబ్బంది లేకుండా వైరా నదికి అడ్డంగా కరకట్ట, మధిర పట్టణ విస్తరణకు హైదరాబాద్ తరహాలో ఔటర్ రింగ్ రోడ్డు వంటి పనులకు అనుమతులు సాధించి వేగంగా పనులు చేపడుతున్న తీరును భట్టి ప్రజలకు వివరించారు. గత కొన్ని నెలలుగా మధిర మున్సిపాలిటీపై విపక్షాలు చేస్తున్న ప్రచారం తన రెండు రోజుల పర్యటనతో డిప్యూటీ సీఎం తిప్పికొట్టారు. మధిర పట్టణ ప్రజల మనసులు గెలిచారు.

# మాపై మీకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

**- ఎమ్మెల్యే మట్ట దంపతులు.**

**- సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీ లో ఘనవిజయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మట్ట దంపతులు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో ఘన విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు , నాయకులకు కార్యకర్తలకు, ఎమ్మెల్యే మట్ట రాగమయి, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి విజయాన్ని చేకూర్చే దాంట్లో మాకు అండగా ఉన్న ప్రజలు నాయకులు మాపై మరింత బాధ్యతను పెంచారని ఆ బాధ్యతను రెండు మున్సిపాలిటీల ను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని మట్ట దంపతులు అన్నారు. ఇంతటి ఘన విజయంలో కీలకంగా వ్యవహరించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , తమ వెన్నంటి ఉండి తమను ముందుకు నడిపించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు .మున్సిపాలిటీల విజయానికి ఎంతగానో కృషి చేసిన ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, నాయకులు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ పాలు పంచుకోవాలి

## -హైద్రాబాద్ ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ రామదాసు

**నేలకొండపల్లిసూర్య మేజర్ న్యూస్**
గ్రామాభివృద్ధి లో ప్రతీ ఒక్కరూ పాలుపంచుకోవాలని హైద్రాబాద్ ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ తేజావత్ రామదాసు సూచించారు.మండలం లోని మంగాపురంతండా పంచాయతీ సర్పంచ్ ధీరావత్ ఆశోక్ రాణి, పాలకవర్గం ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంగాపురంతండా వాసి గా అభివృద్ధిలో తన వంతు భాగస్వామ్యం అవుతానని పేర్కొన్నారు. పుట్టిన గ్రామం ను అభివృద్ధి చేసుకోవటం కోసం ఎక్కడ ఉన్న వారంతా ఒకే తాటి పైకి రావాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ప్రజలు ఇచ్చిన అవకాశం ను వినియోగించి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య సొసైటీ ఉపాధ్యక్షుడు దీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటి మాజీ అధ్యక్షుడు బాలాజీ,మాజీ ఎంపీటీసీ తేజవత్ అరుణ, కోటేశ్వరరావు ,రమణ,మోహన్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యంను చేరుకునేందుకు ఏకాగ్రత అవసరం

## -ఏయంవో ప్రభాకర్ రెడ్డి





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం ను చేరుకునేందుకు ఏకాగ్రత చాలా అవసరమని విద్యాశాఖ ఏయంవో ప్రభాకర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో పీఎంఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యాశాఖ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం మోటివేషన్ మరియు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...గ్రామీణ విద్యార్థుల కోసం పీఎంఆర్ ట్రస్టు చేస్తున్న విద్యా సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. విద్యార్థులు వాటిని వినియోగించుకుని ఉన్నత స్థానాలు సాధించాలని సూచించారు .క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు.పోటీ ప్రపంచంలో ముందు ంజ లో నిలిపేందుకు ప్రేరణాత్మక సందేశం అన్నారు.విద్యారంగం అభివృద్ధి కి ట్రస్టు చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయం అన్నారు. దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్థికంగా ఎన్నుకోబడిన విద్యార్థులు ఉన్నత చదువులు కొనసాగించేందుకు ట్రస్ట్ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని అధ్యక్షుడు రవి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు,మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు,ట్రస్టు నిర్వాహకులు ప్రగతి, ప్రసాద్,భార్గవి పాల్గొన్నారు.

# విజయకేతనం ఎగరవేసిన హస్తం పార్టీ

## - సత్తుపల్లి మున్సిపాలిటీ నీ కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ...,-ఉత్కంఠంగా కొనసాగిన కౌంటింగ్ ప్రక్రియ


23 వార్డు విరివాడ అపర్ణ కాంగ్రెస్


22వ వార్డు ఎండి రెహానా బేగం కాంగ్రెస్


21వ వార్డ్ మందపాటి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్


20వ వార్డ్ బెల్లంకొండ రాము బిఆర్ఎస్


19వ వార్డు కర్నాటి విజయ కుమారి కాంగ్రెస్


18వ వార్డు పరస మానస కాంగ్రెస్


17వ వార్డు కొత్తూరు తులసి బిఆర్ఎస్


16వ వార్డు జొన్నలగడ్డ శ్రీనివాసరావు కాంగ్రెస్


15వ వార్డ్ దూదిపాల రాంబాబు కాంగ్రెస్


14వ వార్డు కుసం పొడి మహేష్, బిఆర్ఎస్


13వ వార్డు ఉప్పు నాగమణి కాంగ్రెస్


12వ వార్డ్ జొన్నలగడ్డ లత బిఆర్ఎస్


11వ వార్డ్ జాన్ మొహమ్మద్ మీర్జా


10వ మట్ట దేవజ్యోతి కాంగ్రెస్


9వ వార్డు జగన్నాథం శీను కాంగ్రెస్


8వ వార్డ్ బండారు శంకర్ చంద్ర కాంగ్రెస్


7వ వార్డు మొహమ్మద్ నసీమా కాంగ్రెస్


6వ వార్డ్ తోట సుజలా రాణి కాంగ్రెస్


5వ వార్డ్ షేక్ హకీమ్ భాష కాంగ్రెస్


4వ వార్డ్ షేక్ మౌలాలి కాంగ్రెస్


3వ వార్డ్ బొంతు సుమలత కాంగ్రెస్


2వ వార్డ్ వీరపనేని రాధిక బిఆర్ఎస్


1వ వార్డ్ మట్టా ప్రసాద్ కాంగ్రెస్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఈ నెల 11న జరిగిన ఎన్నికల ఓటింగ్ కు 13వ తారీకు శుక్రవారం నాడు స్థానిక జ్యోతి నిలయం కళాశాల కౌంటింగ్ హాల్లో కౌంటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌంటింగ్ ప్రక్రియ రెండు రౌండ్లలో పూర్తిచేసుకుని 23 వార్డులలో పోటీ చేసిన అభ్యర్థుల్లో 17 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా ,6 వార్డులు బి ఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది . ఈ 23 వాటిల్లో 17 వార్డులు కాంగ్రెస్ రావటం వలన మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసింది.

**23 వార్డులకు విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు .**
1.మట్టా ప్రసాద్ ,కాంగ్రెస్ .2. ,వీరప్పనేని రాధికా.బాబి బి ఆర్ఎస్ ,3 .బొం తు సుమలత కాంగ్రెస్ , 4. గ్రాండ్ మౌలాలి కాంగ్రెస్ .5.హకీమ్ ఫాషా కాంగ్రెస్.6 తోట సుజలరాణి కాంగ్రెస్ 7 .నసీమా షరీఫ్ కాంగ్రెస్ , 8.శరత్ చంద్ర కాంగ్రెస్ 9. జగన్నాథం శీను కాంగ్రెస్ 10 దేవ జ్యోతి కాంగ్రెస్ 11. జాన్ మహమ్మద్ మీర్జా బి ఆర్ ఎస్ 12. జొన్నలగడ్డ లత బి ఆర్ ఎస్ 13 . ఉప్పు నాగమణి కాంగ్రెస్ 14.కుసం పూడి మహేష్ బి ఆర్ ఎస్ , 15.దూదిపాల రాంబాబు కాంగ్రెస్ 16. జొన్నలగడ్డ శ్రీనివాసరావు కాంగ్రెస్ ,17.కొత్తూరు తులసి బి ఆర్ఎస్ ,18 .పరసా మానస కాంగ్రెస్ 19.కర్నాటి విజయ కుమారి కాంగ్రెస్, 20.బెల్లంకొండ రాము బి ఆర్ ఎస్ , 21 .మందపాటి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ , 22 .రెహానా బేగం కమల్ పాషా కాంగ్రెస్ ,23. విరివాడ అపర్ణ కాంగ్రెస్ ఓట్ల మెజారిటీ సాధించారు.

మున్సిపాలిటీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసినందుకు అభినందిస్తూ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్ లు గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# చాణిక్య సర్వేనే నిజమైంద

**- మున్సిపల్ ఎన్నికల్లో చాణిక్య పొలిటికల్ సర్వే రిపోర్ట్ సక్సెస్**
**- విలేకరుల సమావేశంలో చాణిక్య స్టాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ హర్షం**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీల గెలుపు, ఓటములపై తాము చేపట్టిన క్షేత్రస్థాయి సర్వేలో 95శాతం వాస్తవాలు వెల్లడి అయ్యాయని, చాణిక్య సర్వే చెప్పిందే నిజమైందని చాణిక్య స్టాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చాణిక్య ముఖేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో 121 మున్సిపాలిటీ ఎన్నికలలో, 40 మున్సిపాలిటీలకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటుచేసి సర్వే అండ్ స్టాటజీస్ తో అక్కడి అభ్యర్థుల గెలుపుకు అవసరమైన అన్ని వ్యూహాలు రచించడంలో తమ సంస్థ విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో తాము చేపట్టిన సమగ్ర సర్వేలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్రేడ్ మార్క్ స్పష్టంగా కనిపిస్తుందని, ఏదులాపురం, కల్లూరు మున్సిపాలిటీలలో పొంగులేటి సోదరుల విస్తృత ప్రచారం ప్రజల్లో ప్రభావితం చేసిందని, ఓటు బ్యాంకు కాంగ్రెస్ కు అనుకూలంగా మారబోతుందని తాము వెల్లడించిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. చైర్మన్ ల పదవులు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, కొన్ని వార్డులలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ఓటు బ్యాంకు గణనీయంగా పెరుగుతుందని, తాము చెప్పిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. ఏదులాపురం, వైరా, కల్లూరు, సత్తుపల్లి, మధిర, ఇల్లందు, కొత్తగూడెం ప్రాంతాలలో తమ ప్రతినిధులు క్షుణ్ణంగా, అన్ని అంశాలను క్రోడీకరించి క్షేత్రస్థాయిలో ఎవరు గెలుస్తున్నారు, వారికి ఉన్న విజయావకాశాలు ఏ




మేరకు ఫలిస్తాయో, అన్ని అంశాలపై ముందుగానే తమ సంస్థ పసిగట్టి వాస్తవ రిపోర్టును ముందుగానే తెలియజేయడం జరిగిందని వెల్లడించారు. తాను ఈ జిల్లాకు చెందిన వానిగా సుపరిచితమేనని, గత 12 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తూ, ప్రముఖమైన సర్వే సంస్థలలో ఐదో స్థానంతో మంచి గుర్తింపు సాధించామన్నారు. అదే చాణిక్య సర్వే రిపోర్ట్ మరోసారి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో వెల్లడైందని హర్షం వ్యక్తం చేశారు. తమ చాణిక్య సర్వే ఏజెన్సీ కి సహాకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధి ఉమా శంకర్ పాల్గొన్నారు.

# మల్లన్న జాతరకు వేళాయె....

**-నేటినుండి జాతర మహోత్సవాలు ప్రారంభం...**

**- ఏర్పాట్లు పూర్తి చేసిన పాలకమండలి- దేవాదాయ శాఖ..**

**- పోలీసుల భారీ బందోబస్తు..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నపురెడ్డిపల్లి లోని మృత్యుంజయ ఆలయంగా పేరుగాంచిన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి జాతరకు వేళయింది. ఈనెల 14 నుండి 16 వరకు మూడు రోజులపాటు జరిగే మహాశివరాత్రి జాతర మహోత్సవం, శనివారం ఉదయం మంగళ తోరణాలు, గ్రామ సంకీర్తనము, యాగశాల ప్రవేశము, కాలభైరవ పూజ, గణపతి పూజ, పుణ్యావాసము, దీక్ష దారన, ధ్వజారోహణ, పంచాంగవ్య ప్రాసన, వాస్తు హోమము, ఘంటపారాధనతో ప్రారంభం కానున్నది. జాతరకు తరలిరానున్న వేలాది మంది భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు వివిధ శాఖ అధికారులతో ఏర్పాట్లు చేశారు.

**ఆలయ పూర్వ చరిత్ర :-**

1975లో అప్పటి దేవాదాయ శాఖ స్థపతి గణపతి ఆధ్వర్యంలో శివాలయానికి శంకుస్థాపన చేసి గర్భాలయం వరకు నిర్మించి పనులు నిలిపివేశారు. క్రమేపి పెనుబల్లి వాస్తవ్యులు వంగా సీతారామయ్య ప్రతి సంవత్సరం శివరాత్రికి కళ్యాణం జరుపుతూ ఉండేవారు, ఈ క్రమంలో ఆలయం శిధిలావస్థకు చేరింది. 1985లో గ్రామస్తులు గుడి సత్యనారాయణ అనే సిద్ధాంతి చేత ఆలయం వాస్తు చూపించారు. శిధిలమైన గర్భగుడిలో ఆయన ధ్యానం చేసి త్వరలో మృత్యుంజయ ఆలయంగా ప్రసిద్ధి చెందుతుందని వివరించారు. ఈ నేపథ్యంలో 2006 లో విజయదశమి రోజు ఆలయ పునర్నిర్మాణం చేయాలని అన్నపురెడ్డిపల్లి గ్రామ బిడ్డ మారగాని శ్రీనివాసరావు గ్రామస్తులతో చర్చించారు. అప్పటి ప్రభుత్వ అధికారులతో ఉన్న పరిచయాలతో ఆలయ స్థితిగతులను అధికారులకు విన్నవిచ్చి దేవాదాయ శాఖ నుంచి 13 లక్షల రూపాయలు మంజూరు చేయగా మిగతా ధనమును ఆయన సొంత ఖర్చులు, భక్తుల విరాళాలతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కాశీ నుంచి శివలింగాన్ని పానిపట్టం చెన్నై నుంచి ఉత్సవ పంచలోహ విగ్రహాలు తెప్పించి ఫిబ్రవరి 7, 2007 న ఆలయ ప్రతిష్ట చేశారు..

**-ఆలయం ప్రాంగణంలో ఉన్న విగ్రహాలు :-**

ఆలయ గర్భగుడి 108 శివ లింగాలతో కూడిన శివలింగాకారం ఆలయం, భారీ నందీశ్వరుడు, శివపార్వతలు, దక్షిణామూర్తి మృత్యుంజయుడు, భక్తకన్నప్ప, భక్త ఆంజనేయస్వామి, సూర్య శివలింగం, కాలభైరవుడు, విగ్రహాలు నవగ్రహాల దేవాలయం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం కోనేరును ఏర్పాటు చేశారు. భక్తుల వసతి సౌకర్యం కోసం కోటి రూపాయల వ్యయంతో విశ్రాంతి భవనాన్ని నిర్మించారు. ఫిబ్రవరి 28, 2022న ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకుడు మారగాని శ్రీనివాసరావు 21 అడుగుల జల లింగేశ్వరుని ప్రతిష్ట చేశారు.

**-శివరాత్రి జాతర ఏర్పాట్లు:-**

ఈనెల 14, 15, 16, తేదీలలో మహాశివరాత్రి జాతర నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న విగ్రహాలకు నూతన రంగులతో ముస్తాబు, జాతరకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, చలవ పందెరలు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య పనులు, మరుగుదొడ్లు, ఆలయ ప్రాంగణం లైటింగ్, మిలిమిట్లు గొలుపే విద్యుత్ దీపాలు , జాతర సమయంలో రెప్పపాటు





సమయం కూడా కరెంటు అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ ఏర్పాట్లు, ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో 24 గంటల వైద్య శిబిరాలు, సత్తుపల్లి, కొత్తగూడెం, పాల్వంచ నుండి ఆర్టీసీ బస్సుల సౌకర్యం, ప్రముఖ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు,ఈనెల 15వ తేదీ సాయంత్రం మహా అన్నదానం, కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ ఆధ్వర్యంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**స్వామివారి కల్యాణానికి ఏర్పాట్లు :-**

ఈనెల 15 తేదీన మహాశివరాత్రిని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ఉన్న కల్యాణ మండపంలో రాత్రి 10 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. కళ్యాణాన్ని వీక్షించేందుకు చుట్టుపక్కల మండలాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు విచ్చేస్తూ ఉంటారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని ఆలయ పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు, మేనేజర్ పాకల వెంకటరమణ తెలిపారు.









## 12వ వార్డులో మాది నేని సునీత గెలుపు

**వైరా సూర్య ఆర్ సి :--**





వైరామున్సిపాలిటీ ఎన్నికల్లో 12వ వార్డులో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మిట్టపల్లి కృష్ణవేణిపై 30 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు మాది నేని సునీతకు 393 ఓట్లు మిట్టపల్లి కృష్ణవేణికి 363 ఓట్లు లభించాయి ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ 12 వార్డులో నన్ను గెలిపించిన వార్డు ప్రజల రుణం తీర్చుకోలేనని నా విజయం కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి నాయకులకు కార్యకర్తలకు వార్డులో బాధ్యతలు చేపట్టిన ఇన్చార్జిలకు ప్రతి ఒక్కరికి మీరు పడ్డ కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## వాలీబాల్ రాష్ట్ర జట్టుకి ఎంపికైన ప్రేమ్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సీఎం కప్ వాలీబాల్ కేటగిరిలో రాష్ట్ర స్థాయి జట్టుకి పెనుబల్లి మండల విద్యార్థి ఎంపిక అయ్యాడు. అరుణోదయ మెరిట్ స్కూల్లో చదువుతున్న తుమ్మలపల్లి గ్రామానికి చెందిన పట్రా ప్రేమ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకి ఎంపిక అవడం పట్ల ప్రేమ్ ని అరుణోదయ మెరిట్ స్కూల్ కరెస్పాండెంట్ శంకర్, అధ్యాపక బృందం, తోటి విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# పినపాకలో పులి అడుగుజాడలు

**-భయాందోళనలో సమీప ప్రజలు**
**-ధృవీకరించని ఫారెస్టు అధికారులు**





మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)- పినపాక మండలంలో పులి అడుగుజాడలు కలం కలం సృష్టిస్తున్నాయి. టి.కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని భీమవరం అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్టు ఆనవాళ్లు లభించాయి. గ్రామానికి సమీపంలోని కణితి ప్రసాద్ పొలం వద్ద పులి అడుగుజాడలను అటవీ అధికారులు గుర్తించారు.అడవికి ఆనుకుని ఉన్న వ్యవసాయ భూముల వద్ద ఈ అడుగుజాడలు కనిపించడంతో గ్రామస్థుల్లో భయాందోళన నెలకొంది. సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు.పెద్దపులి లేదా చిరుతపులి ముద్రాల అనే కోణంలో అటవీశాఖ అధికారులు విచారిస్తున్నారు. పులుల కదలికలపై నిఘా ఉంచినట్లు అధికారులు తెలిపారు.అయితే భీమవరంలో పులి సంచారంపై అధికారులు మాత్రం ఇంకా ధృవీకరించలేదు.ఏది ఏమైనా గ్రామ ప్రజలు రాత్రి వేళల్లో అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, పశువులను సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలని సూచించారు. అవసరమైతే ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపడతామని అటవీ అధికారులు పేర్కొన్నారు. స్థానికులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఆనవాళ్లు గమనించినా వెంటనే అటవీశాఖకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

# పాత పాల్వంచలో మరోసారి సత్తా చాటిన కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో పాత పాల్వంచలో కొత్వాల తన సత్తా నిరూపించారు. ఈ నెల 11 తేదీన జరిగిన ఎన్నికల్లో పాల్వంచ 46 వ డివిజన్ కొత్వాల సతీమణి విమలా దేవి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేశారు. శుక్రవారం జరిగిన కౌంటింగ్‌లో ఆమె తన సమీప ప్రత్యర్థి సిపిఐ అభ్యర్థిని మహ్మద్ జిలానీ బేగం పై 442 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థిని విమలాదేవి కి 1005 ఓట్లు రాగా సిపిఐ అభ్యర్థి మొహ్మద్ జిలానీ బేగంకి 563 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థిని పరిటాల శ్రీలతకి 367 ఓట్లు వచ్చి మూడవ స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో కొత్వాల మేన మామ, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆయన కుమారులు వనమా రాఘవేంద్ర రావు, వనమా రామక్రిష్ణ కుటుంబసభ్యులు కొత్వాలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా విశేషంగా ప్రచారం గావించినప్పటికీ కొత్వాల కే గెలిపు వరించింది.

**-పాల్వంచలో కొత్వాల విమలాదేవిల విజయోత్సవం**

46వ డివిజన్ నుండి విజయం సాధించిన కొత్వాల విమలాదేవి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనుబోస్ కళాశాల కౌంటింగ్ కేంద్రం నుండి పాత పాల్వంచలోని వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మిత్రులు కొత్వాల అభిమానులు పాల్గొన్నారు.

# మానవ జీవిత మర్మాన్ని తెలిపే ఖురాన్

**- గ్రంథం అవతరణ జరిగిన మాసం,**
**- షేఖ్ అబ్దుల్ బాసిత్.**



కొత్తగూడెం,సూర్య(మేజర్‌న్యూస్)-చావు పుట్టుకల నడుమ మానవ జీవిత మర్మాన్ని తెలిపే మానవాళి మార్గదర్శి సృష్టి కర్త ఆదేశాల గ్రంథం ఖురాన్ అవతరించిన నెల రంజాన్ నెల అని షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.పవిత్ర శుక్రవారం సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ రామవరం లోని జమా మస్జిద్ లో ఆయన మాట్లాడుతూ సృష్టికి సృష్టికర్త అయిన దేవుడు ఒక్కడే అని, మానవులందరూ ఒక్కటే అని పేర్కొన్నారు. కుల మత వర్గ వర్ణ హెచ్చుతగ్గులు లేవని ఎవరైతే దైవభీతి కలిగి నైతికంగా ఉన్నతులో వారు గొప్పవారని తెలిపే ఖురాన్ రంజాన్ మాసంలో అవతరించింది అని అన్నారు.మంచి మానవతా విలువలు పెంపోదించి, సమాజం లో సోదరభావం శాంతి సామరస్యాలు వెల్లివిరియాలి అంటే మనిషి ఖురాన్ బోధనలకు అనుగుణంగా జీవించాలని కోరారు.ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా అర్థం చేసుకుని సమాజం పేదసాదల పట్ల సానుభూతి వ్యక్తం చేసే మాసం అని, ఉపవాసాలు పాటిస్తూ సమాజం లో మంచిని పెంచాలని, చెడును నిర్మూలించే పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఇర్ఫాన్, మస్జిద్ అధ్యక్షులు ఖమర్, సలీం, జాకీర్, నజీర్, మస్తాన్ సాబ్, ముజాహిద్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వీరే



ఇల్లందు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్) -ఇల్లందు మున్సిపాలిటీ 24 వార్డుల్లో జరిగిన ఎన్నికల్లో ఈ క్రింది అభ్యర్థులు గెలుపొందారు.





# సత్తుపల్లి అటవీ శాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ

**ఖమ్మం (సూర్య బ్యూరో);**
తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ డాక్టర్ సువర్ణ మేడం సత్తుపల్లి అటవీ రేంజ్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. భద్రాద్రి సర్కిల్ సీసీఎఫ్ డా. భీమా నాయక్ ఐఎఫ్ఎస్, ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్, సత్తుపల్లి ఎఫ్‌డీఓ మంజుల తో కలిసి అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె శ్రీకారం చుట్టారు.







**ముఖ్య కార్యక్రమాల వివరాలు:**
1మౌలిక సదుపాయాల కల్పన:-వీఐపీ రూమ్: సత్తుపల్లి టింబర్ డిపోలో అధికారిక సమావేశాల నిర్వహణ కోసం నూతనంగా నిర్మించిన వీఐపీ గదిని పీసీసీఎఫ్ ప్రారంభించారు. వాచ్ టవర్: అడవుల రక్షణ, అగ్నిప్రమాదాల నివారణే ధ్యేయంగా చంద్రయ్యపాలెం బీట్ పరిధిలో ఏర్పాటు చేసిన వాచ్ టవర్‌ను ప్రారంభించి, అక్కడి నుంచి అటవీ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. 2. సామాజిక బాధ్యత - - విద్యాభివృద్ధి చంద్రయ్యపాలెం మండల ఉన్నత ప్రాథమిక పాఠశాలను సందర్శించి, అటవీ శాఖ నిధులతో పాఠశాలకు వేయించిన సుందరమైన రంగులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన డాక్టర్ సువర్ణ డా. భీమా నాయక్ వారికి ఉచితంగా నోట్‌బుక్స్, పెన్లు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. అడవుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. 3. గిరిజన సంక్షేమం - ఆరోగ్యం , ఉపాధి: --కంటైనర్ ఆసుపత్రి: చంద్రయ్యపాలెం వన సంరక్షణ సమితి సభ్యుల ఆరోగ్య అవసరాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంటైనర్ ఆసుపత్రిని ప్రారంభించారు.- ఉపాధి వనరులు : వి.ఎస్.ఎస్ సభ్యుల ఆర్థిక పరిపుష్టి కోసం అటవీ శాఖ అందించిన వాహనాలను పరిశీలించారు. అదనపు ఆదాయం కోసం అందజేసిన లీఫ్ ప్లేట్స్ (విస్తరాకుల) మిషన్లు, కాటన్ విక్స్ (వత్తుల) తయారీ యూనిట్లు, మరియు తేనెటీగ పెట్టెల పనితీరుపై సభ్యులతో చర్చించి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు."అడవుల పరిరక్షణలో స్థానిక వన సంరక్షణ సమితి సభ్యుల పాత్ర వెలకట్టలేనిది. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే అడవుల రక్షణతో పాటు పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుంది."- డాక్టర్ సువర్ణ, పి.సి. సి.ఎఫ్ తెలంగాణ..' 'భద్రాద్రి సర్కిల్ పరిధిలో అటవీ రక్షణతో పాటు స్థానికులకు ఉపాధి కల్పించడం మా ప్రధాన లక్ష్యం. విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలకు అటవీ శాఖ నిరంతరం కృషి చేస్తోంది."- డా. భీమా నాయక్, సీసీఎఫ్, భద్రాద్రి సర్కిల్ "కొత్త ఇళ్ల నిర్మాణం, పాత ఇళ్ల మరమ్మతులు, మరియు అటవీ ప్రాంత పిల్లల ఉన్నత చదువులకు సహాయం అందించడం ద్వారా అటవీ శాఖ ప్రజలకు మరింత చేరువవుతోంది."- సిద్ధార్థ విక్రమ్ సింగ్, డీఎఫ్ఓ, ఖమ్మం. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రేంజర్ అటవీ శాఖ సిబ్బంది, వన సంరక్షణ సమితి సభ్యులు స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు







# అంతర్జాలాన్ని సురక్షితంగా వినియోగించుకోండి

**-బాలల సంక్షేమ కమిటీ సభ్యులు లక్ష్మయ్య**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
అంతర్జాల వినియోగం తప్పనిసరి అయిన పరిస్థితులలో బాలలు అంతర్జాలాన్ని వినియోగించేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని బాలల సంక్షేమ కమిటీ సభ్యులు లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 10 సురక్షిత అంతర్జాల వినియోగ దినోత్సవం సందర్భంగా స్కోప్ ఆర్డి చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, బాలలు సమయాన్ని చక్కగా సద్వినియోగం చేసుకొని చదువుకునే ప్రతి విషయంపై సమగ్ర పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. సెల్ఫోన్ అంతర్జాలం బాలలకు కొంతమేర ఉపయోగపడినప్పటికిని విద్యార్థి దశలో వాటిని అతిగా వినియోగించడం వలన నష్టాలు ఎక్కువగా వస్తాయని తెలిపారు పుస్తక పఠనం ఆరుబయట ఆడుకోవడం తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో నిరంతరం సంభాషించడం తదితర అంశాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని హితవు పలికారు రాబోయే పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలను రాయాల్సిందిగా కోరారు. బాలలకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు లేదా తమ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు మరో అతిథి సైబర్ సెక్యూరిటీ నిపుణుడు వెంకీ నాయుడు బాలినేని మాట్లాడుతూ సెల్ ఫోను వినియోగించేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి వ్యక్తిగత హక్కులకు భంగం కలగకుండా ఫోన్లో గాని ట్యాబ్ నందు గాని సెట్టింగ్స్ ను ఎలా అమర్చుకోవాలి బలమైన పాస్వర్డ్ లను ఎలా పెట్టుకోవాలి? ఏవైనా సమస్య ఉత్పన్నం అయితే ఎవరిని సంప్రదించాలి సురక్షితంగా అంతర్జాలాన్ని ఎలా వినియోగించాలో విద్యార్థులకు చక్కగా వివరి స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఆన్లైన్ నందు బాలలు వేధింపులకు గురి కాకుండా ఎలా సురక్షితంగా ఉండాలో నిరంతర



అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా స్టేట్ హోల్డర్లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. . వాట్సప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ మోసపూరిత ఫోన్ కాల్స్ మెసేజ్ లు తదితరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని డిజిటల్ అరెస్ట్ బ్యాంక్ మోసాలు కేవైసీ తదితరాలను జాగ్రత్తగా ఉండాలని కోరారు ఆన్లైన్ మోసాలను వెంటనే 1930 లేదా డయల్ 100 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు

**-విద్యార్థులకు రాత అట్టలు (ఎగ్జామ్ పాడ్స్) అందజేత**

స్కోప్ ఆర్డి సంస్థ ద్వారా ఈ నెలలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న 50 మంది విద్యార్థులకు రాత అట్టలు మరియు పెన్నులను ఉచితంగా అందజేయడం జరిగింది అనంతరం సురక్షితంగా అంతర్జాలాన్ని ఎలా వినియోగించుకోవాలి వ్యక్తిగత సమాచారాన్ని ఏ విధంగా గోప్యంగా ఉంచుకోవాలి అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అతిథుల చేతుల మీదగా బహుమతుల ప్రధానం చేయడం జరిగింది అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచడం జరిగింది .ఈ కార్యక్రమంలో కే సుజాత వెంకీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెంకీ నాయుడు బాలినేని , భరోసా లలిత, ఏ హెచ్ టి యు భాస్కర్ ,కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ప్రత్యేక అధికారిని ఆయేషా బేగం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# సారథి నగర్ ప్రాంతంలోని బీరప్ప గుడి ప్రక్కన గోరిగా హరీష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 2026 బుధవారం ప్రారంభమైంది





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా దీ=ా నాయకులు తోట రామారావు పాల్గొని ఆటలో పాల్గొంటున్న వివిధ టీమ్లను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది. తదనంతరం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా వివిధ టీమ్ల ప్రతినిధులు బౌలింగ్ చేయగా జిల్లా దీ=ా నాయకులు తోట రామారావు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట రామారావు మాట్లాడుతూ యువత అత్యంత ఉత్సాహంగా పాల్గొనే ఆట క్రికెట్ అని ఈ క్రికెట్ పోటీల్లో అనేకమంది దాతలు ముందుకొచ్చి ప్రోత్సహిస్తుంటారని. మన ప్రాంతంలో ప్రతి సంవత్సరం అనేక టీముల ఆధ్వర్యంలో మన సారథి నగర్ ప్రాంతంలో ఈ టోర్నమెంట్ క్రికెట్ నిర్వహించటం చాలా శుభ పరిణామం అని వారికి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఈ కార్యక్రమంలో మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకట్ , చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, మధు, మహేష్ రవీందర్, వీరేందర్ ఆకుల సత్యం, నిమ్మల నవీన్, షమ్మీ, బాజీ, తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ దే

## 12 కాంగ్రెస్, 7 బిఆర్ఎస్, స్వతంత్ర్య అభ్యర్ధి 1చోట విజయం




















**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 13**

మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్ విజయకేతనం ఎగరవే సింది.. మొత్తం 20 వార్డు లకు గానూ 12వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించి చైర్మన్ పీఠం దక్కించుకుంది.

విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్ధులను మంత్రు పొంగులేటి,తుమ్మల, శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు అభిన ందించారు.. **విజేతలు వీరే...** విజయం సాధించిన అభ్య



ర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. జిల్లేళ్ళ స్వాతి ( 1,వార్డు కాంగ్రెస్), బీరెల్లి మాదవరావు (2వ వార్డు కాంగ్రెస్),దాసరి సుదారాణి (3వ వార్డు, కాంగ్రెస్ ),భూక్యా రాంబాయి ( 4వ వార్డు, కాంగ్రెస్ ), శీలం కోటేశ్వరి (5వ వార్డు, కాంగ్రెస్), బాణోతు మారోణి (6వ వార్డు, కాంగ్రెస్), ధరావత్ మోహన్ నాయక్ (7వ వార్డు, కాంగ్రెస్), లక్కినేను రఘు (8వ వార్డు బిఆర్ఎస్ ),కళ్యాణపు నవ్య ( 9వ వార్డు, బిఆర్ఎస్ ), పెద్దబోయిన లక్ష్మి(10వ వార్డు,కాంగ్రెస్ ), కిష్టమశెట్టి లక్ష్మి ( 11వ వార్డు కాంగ్రెస్), మహ్మద్ ఇస్మాయిల్ (12వ వార్డు, టిఆర్ఎస్ ), దార్ల చిన్నలక్ష్మి ( 13వ వార్డు, బిఆర్ఎస్ ), సయ్యద్ రేష్మా ( 14వ వార్డు,, బీఆర్ఎస్ ), యాసా నాగమణి (15వవార్డు, కాంగ్రెస్ ), ఉబ్బన్న రాంబాబు (16వ వార్డు స్వతంత్ర అభ్యర్ధి), కనపర్తి శ్యామల ( 17 వ వార్డు, బీఆర్ఎస్ ), పెడకంటి కృష్ణయ్య అలియాస్ రామకృష్ణ (18వ వార్డు, బిఆర్ఎస్), ఖమ్మంపాటి రాధ (19వ వార్డు, కాంగ్రెస్), గుండ్ల పుల్లారావు (20వార్డు, కాంగ్రెస్) విజయం సాధించారు.

## తెలుగు ప్రతిభా పాటవ పరీక్ష విజేతలు వీరే...

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




ఖమ్మం జిల్లా తెలుగు ఫోరం ఆధ్వర్యంలో స్థానిక రిక్కా బజార్ పాఠశాలలో నిర్వహించిన తెలుగు ప్రతిభాపాటవ జిల్లాస్థాయి పరీక్ష జరిగింది. తెలుగు ఫోరం జిల్లాఅధ్యక్షులు వై.దేవయ్య అధ్యక్షతలో జరిగిన ఈ పరీక్షలో 21 మండలాలకు చెందిన 37 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశ్నా పత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతా, కన్నెగంటి వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ ప్రతిభా పరీక్షలో విజే తలుగా జిల్లా మొదటి స్థానంలో సిహెచ్ మహేష్ నేలకొండపల్లి, డి. యశ్వంతి ఎడవల్లి, ద్వితీయ స్థానంలో కే. త్రివేణి బిల్లుపాడు, ఎస్కే రెహన్ ముదిగొండ, తృతీయ స్థానంలో జి. విమల కిరణ్ సత్తుపల్లి నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జీడీ ఎస్వీ రమణ, గౌరవ అధ్యక్షులు సీతారామరావు కోశాధికారి జై .నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు ఎస్. నాగార్జున, ఉపాధ్యాయులు డాక్టర్ కోళ్ల వెంకటేశ్వర్లు, పురుషోత్తమరావు, గోపికృష్ణ, సుచరిత, సుజాత, సునంద దేవి, బ్రహ్మం ,రవి నాయక్, గోపమ్మ, రాధిక, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మరణించిన తుమ్మల నరసింహారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



48వ డివిజన్ స్థానిక వెంకటేశ్వర నగర్ ప్రాంత నివాసితుడు తుమ్మల నరసింహారెడ్డి రానున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తమ ఇంటి బిల్డింగును శుభ్రపరుస్తూ అకస్మాత్తుగా క్రిందకు జారిపడి మృతి చెందారు.వారి మృతి సమాచారం తెలిసిన వెంటనే జిల్లా దీ=ూ నాయకులు తోట రామారావు వెనువెంటనే వారి ఇంటికి వెళ్ళి కుటుంబ దిక్కును కోల్పోయి శోకసముద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి మనోధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తోట రమేష్,చిన్న మల్లేశం, బాలరాజు, కిరణ్ కుమార్, వీరందర్, రవీందర్,కునుపురి మహేష్, కునుపురి మధు, తదితరులు పాల్గొన్నారు.